# అచ్చంపేటలో ఎగిరేది గులాబీ జెండానే..



బల్మూర్ మండల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- నాపై హత్యా ప్రయత్నాలు చేస్తున్నారు
- ఎవరి బెదిరింపులకు భయపడం..
- విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బల్మూరు, నవంబర్ 22 : ఎవరు ఎన్ని చెప్పినా, ఏమి చేసినా అచ్చంపేటలో ఎగిరేది గులాబీ జెండానే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గెలవడం చేతకాగా నాపై ఆ పార్టీ నాయకులు హత్యా ప్రయత్నాలు చేస్తున్నారని, తాగు ఎవరి బెదిరింపులకు భయపడి పారిపోయే వ్యక్తిని కాదని, నాలో ఊపిరి ఉన్నంత వరకు అచ్చంపేట ప్రజలు కోసమే పనిచేస్తానని ప్రకటించారు. బుధవారం మండలంలోని పోలిశెట్టిపల్లి, గట్టుతుమ్మెన్, మహదేవుపూర్, మంగళకుంటపల్లి, ఇప్పకుంట, చెన్నారం, కొత్తపల్లి, గోదల్, తుమ్మెన్‌పేట, జినుకుంట, పోల్లెపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఆయనకు ప్రజలు బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మరని చెప్పారు. ప్రజలు అభివృద్ధి చేసే నాయకులకు అండగా నిలిచి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని, నియోజకవర్గంలో చేసిన ప్రగతి పనులు చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మి, విండో చైర్మన్ నర్సయ్య, సీనియర్ నాయకులు కరుణాకర్‌రావు, గోపాల్‌నాయక్, రాజేందర్‌గౌడ్, చుక్కారెడ్డి, వెంకటయ్య, పీజేఆర్, సర్పంచులు ప్రియాంకాగణేశ్, సువర్ణాఅశోక్‌రావు, రవిచంద్రారెడ్డి, పుష్పవతమ్మ, నాగరాజు, ఎంపీటీసీలు నారాయణ, ఆంజనేయులు, సురేందర్, అంకులయ్య, విండో డైరెక్టర్ అంజన్‌రెడ్డి, నాయకులు గంట్ల సురేశ్, అశోక్‌రావు, ప్రేమ్‌కుమార్‌రావు, బాల స్వామి, సంపత్‌రావు, రాము, చిన్న ఎల్లయ్య, తిరుపతయ్యతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కలిసికట్టుగా పని చేయాలి

- మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

తాడూరు, నవంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు పాత, కొత్త అనే తేడా లేకుండా అందరు కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రానికి సీనియర్ నాయకులు శ్రీనివాసులు ఇంటి ఆవరణలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలన్నారు. కార్యకర్తలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ అంధకారంలోకి పోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు యార రమేశ్, సర్పంచ్ యాదమ్మ శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ బాల గౌడ్, నాయకులు అర్థంరవి, పాండు, బాలకృష్ణ, కృష్ణయ్య, పర్వతాలు, మశన్న, పర్వతాలు, కొండల్‌రావు, తిరుపతిరావు, లక్ష్మయ్య, అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. చంద్రబాబు పాలన వస్తది



అప్పాజిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన
- ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటు వేస్తే తెలంగాణలో చంద్రబాబు రాజ్యం ఏలుతాడని, పాలన కాంగ్రెస్ చేసినా పగ్గాలు ఆయన చేతులలో ఉంటాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజిపేట మండలంలో 8గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం చేగుంట, గొరిట, బాజీపూర్, అప్పాజిపల్లి గ్రామాల్లో సాయంత్రం బావాజీపల్లి, పోతిరెడ్డిపల్లి, వెంకాయపల్లి, కోడుపర్తి గ్రామాల్లో ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబునాయుడు మద్దతివ్వడంలో మతలబు ఉందన్నారు. ఆయన పార్టీ పోటీనుంచి తప్పుకొని కాంగ్రెస్ మద్దతిస్తుండని, దీని ద్వారా ఇక్కడ అధికారం చేతి ఉంచుకోవాలని ఎత్తగడ వేస్తున్నారన్నారు. విజ్ఞులైన తెలంగాణప్రజలు ఇది ఆలోచించాలన్నారు. మంచిమాటలు ఏవో.. మాయమాటలు ఏవో ప్రజలు గుర్తించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్‌ది సంక్షేమ పాలనని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమప్రాధాన్యతను ఇచ్చామని, 90 శాతం ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను అందించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ అధఃపాతాళానికి పడిపోతున్నారు. వారిలో ఇప్పటికే కుర్చీలాట ప్రారంభమైందని, సీఎం సీటు కోసం కొట్లాడుతున్నారన్నారు. వారికి అధికారం కావాలని పాలన మాత్రం పట్టదన్నారు. ఇటీవల కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఆరు నెలల్లోనే ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిందన్నారు. కరెంటు లేక అక్కడి రైతులు గోస పడుతున్నారని విమర్శించారు. రైతులకు చేయూతను ఇచ్చి వారి సాగు కష్టాలను తీర్చామన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తయితే ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. రైతులు నిజాయితీ పరులని వారు ఆలోచించాలన్నారు. ఆసరా పింఛన్ల ద్వారా వృద్ధులను వికలాంగులను ఆదుకున్నామని వివరించారు. అదేవిధంగా. ఈ సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.400కే సిలిండర్ ఇస్తామని, ఆసరా పింఛన్లను రూ.5 వేలకు పెంచుతామని, రైతుబంధు సాయం రూ.16 వేలకు పెంచుతామన్నారు. పేద మహిళలకు రూ.3 వేలు ఇస్తామని వివరించారు. తాను సేవ కోసం రాజకీయాలకు వచ్చానని,ఈ ప్రాంతలో అందరి కష్టాలను తీర్చి రాజకీయల నుంచి వైదొలుగుతానన్నారు. రెండు దఫాలుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచారంలో ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ శ్రేణులు నీరాజనం పట్టారు. ఆయన వెంట నాగం తనయుడు శశీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జోగు ప్రదీప్, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, వేణుగోపాల్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.



మార్చాల ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# ఆశీర్వదించండి.. సేవకునిగా సేవలందిస్తా..

- ప్రతిపక్షాల గారడీ మాటలు నమ్మి మోసపోవద్దు
- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 22 : ఆశీర్వదించండి.. సేవకునిగా సేవలందిస్తా.. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని బీఆర్ఎస్ అభ్యర్థి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎంగంపల్లి, జిల్లెళ్ల, మార్చాల, కుర్మిద్ద, జీడిపల్లి, వెంకటాపూర్, ఎలికట్ట, తోటపల్లి, బెక్కెర, వేపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ప్రతిగ్రామంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు డప్పులతో గ్రామస్తులు భారీ స్థాయిలో స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ర్యాలీగా వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 70వేల ఎకరాలకు సాగునీరు అందుతున్న విషయాలను గుర్తు చేశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గానికి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, దీంతో కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కల్వకుర్తి గణనీయమైన అభివృద్ధి సాధించిందని, కల్వకుర్తిని ఆర్డీవో కేంద్రంగా మార్చుకున్నామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ఇతోధికంగా నిధులు కేటాయించిన విషయాలను ఎమ్మెల్యే మరోసారి గుర్తు చేశారు. గ్రామాలలో సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, రైతు వేదికలు, హరితవనాలు, వైకుంఠధామాలు, పల్లెవనాలు నిర్మించుకున్నామని చెప్పారు. ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తనను మరో సారి గెలిపిస్తే సేవకునిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఓట్ల కొరకు ప్రతిపక్ష పార్టీల నాయకులు కల్లబోల్లి మాటలు చెబుతూ వస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని, పొరపాటున కాంగ్రెస్‌కు లేదా బీజేపీ ఓట్లు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సూర్యప్రకాశ్‌రావు, భగత్‌సింగ్, బన్నే శ్రీనివాస్, కిశోర్, పుల్లారెడ్డి, మదన్‌మోహన్‌రావు, జిల్లెళ్ల సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు.



గడ్డబస్వాపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- కొల్లాపూర్‌పై గులాబీ జెండా ఎగరేద్దాం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి, నవంబర్ 22 : రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఆయనకు అండగా నిలబడి కొల్లాపూర్‌పై గులాబీ జెండా ఎగరేయాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలగొండ, మియాపూర్, గడ్డబస్వాపురం, బెక్కెం గ్రామాల్లో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు రంగినేని అభిలాష్‌రావు, డాక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే బీరానికి ప్రజలు డప్పు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగా పడ్డ తెలంగాణను ఆంధ్రా పాలకుల నుంచి కొట్లాడి సాధించుకున్నామని, తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజలు సంక్షేమమే కాకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిపారన్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా తాను గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నానని, ఎన్నో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలో తాను చేసిన అభివృద్ధి పనులు కండ్లముందే కనిపిస్తున్నాయని, ప్రగతిని చూసి మరో సారి ఆశీర్వదించాలన్నారు. ప్రతిపక్షాల మాటలు విని ఓటు వేసి ఢిల్లీ పెద్దల చేతిలో రాష్ట్రాన్ని పెడితే 60 ఏండ్ల పాలన వెనక్కి వెళ్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, సర్పంచులు శ్రీదర్‌రెడ్డి, మధు, రామ స్వామి, శివమ్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.